పేసపాటి నరసింహంగారితో ఇంటర్వ్యూ

అప్పటివాళ్ళు సంస్థానాధీశులు ఆదరించినా వాళ్ళ దగ్గర పనిచేస్తున్నా, కేవలం జీవనోపాధి కోసం సంస్థానంలో పని చేసినవాళ్ళే తప్ప ఇతరత్రా ఆర్థికంగా సంపాదిద్దామనే దృక్పథంలో ఉండేవాళ్ళు కారప్పుడు. వాళ్ళకెక్కువ ఏం ఉండేదంటే సంగీత సాహిత్య శాస్త్రాలు ఇత్యాది ఎందుకోసం నేర్చుకుంటారు? ఆముష్మికాన్ని సాధించడం కోసం నేర్చుకుంటారు. ఆ దృక్పథంతోటే వెళ్ళారు తప్ప ఇప్పటి వాళ్ళలా ఏదో శాస్త్రం ఏదో విద్య అభ్యసించినంత మాత్రం చేత ఒకింత సంపాదిద్దాం, కోటీశ్వరులౌదామనే దృష్టితో చెయ్యలేదు. అలా చేసిన వాళ్ళు మనకు కనబడలేదు. ఆనాడు మహా సంగీత విద్వాంసుడు త్యాగరాజు ఏ సంస్థానాలలోనూ పని చెయ్యలేదు.

తుమరాడ సంగమేశ్వరశాస్త్రిగారు నాకు తెలుసును. నేను కాకినాడలో ఉన్న రోజుల్లో బత్తుర రామేశం గారి సత్రంలో (పిఠాపురంలో ఉండేవాడు) వైద్యం నిమిత్తం వచ్చేడు ఆయన. నేను 14,15 సం॥ల వయసువాణ్ణి బ్రహ్మాండంగా వీణ వాయించేవాడు. బహుశా అలా వీణ వాయించేవాళ్ళు పుట్టరేమో అనుకుంటాను.

నిలబెట్టి వీణను వాయించేవాడు. వీణ పడుకోబెట్టి వాయించే సంప్రదాయం ఆడవాళ్ళు నేర్చుకోడం మొదలైనపపటి నుండే వచ్చింది.

రాజాస్థానంలో ఉన్నా రాజుగారిని కూడా లక్ష్యపెట్టేవరాడు కాదు సంగమేశ్వర శాస్త్రిగారు. నులకు ఆయనకు జీతం 20 రూ॥లు. దాంతోటే కాలక్షేపం చేసేవారు.

సంగీతం ఎందుకు పుట్టింది అంటే పరమేశ్వరారాధనకి పుట్టింది. అలాగే దాన్ని వాళ్ళు వినియోగించుకున్నారు. కాలధర్మం చెందారు.

తన యిష్టానికి నియమాలకు వ్యతిరేకంగా ఏదీ చేసేవారు కాదు. మీకో చిన్న ఉదాహరణ చెప్తాను. బొబ్బిలిలో తుమరాడ వెంకయ్య, చిత్తజల్లు నరసింహం అని భామ వేషగాళ్ళు ఉండేవాళ్ళు. భాగవతంలో భామవేషం కట్టేవాళ్ళు. ఓ మాటు ఎందుకో వీళ్ళలో ఎవరిమీదో రాజుగారికి కోపం వచ్చి దేవిడీ ఇవ్వమని చెప్పేసారు. వెళ్ళిపోతూ వాళ్ళు ఒకమాట చెప్పి పోయారు. మీరు దేవిడి ఇవ్వమని చెప్పారు. మాకు బాధలేదు. కానీ ఒక్కటి జ్ఞాపకం ఉంచుకోండి మీరు - మేం గంటకి మీలాంటి రాజుల్ని అరుగురిని సంపాదిస్తాం. కానీ మాలాంటి విద్వాంసుల్ని మాత్రం మీరు జన్మలో సంపాదించలేరని చెప్పి బయటకు

వచ్చేసారు. వాళ్ళను తీసేసేరని తెలిసింది. విజయనగరం ఆనంద గజపతిగారు వెంటనే వేసేసుకున్నారు వాళ్ళను. రాజాగారు పిల్చేరు. అయితే విజయనగరం వాళ్ళకు ఓ షరతు పెట్టారు. పానుగంటి వారు అధ్యక్ష ఉపన్యాసం ఇచ్చారు. ఒకటే చెప్పారు. ఆ సభలో ఎలాంటిదట.

ఆస్థాన వైణికాగ్రణి వీణారమృతాస్వాదనా శమునైని

చిలుకలు గూడ స్తంభోపరి టంకముల నుండి సహజ వైఖరిని

రామాయనబోయి రీమాయను చున్నదీ సభయందు అన్నాడట.

అంత సుప్రసిద్ధత్వం ఆ సంస్థానానికి సంగీతంలో కలుగచేసాడాయన. అటువంటివాడు ఎడంచేత్తో వీణ తీగలు ఠంగ్ అని కొట్టేవాడు. ఆ తర్వాత స్వరం వేసేవాడు. కుడి చెయ్యి ఎంతసేపూ, అమ్మా! శారదా! అనే ధ్యాస సరస్వతీ దేవి మీద ఉండేది తప్పిస్తే మరేదీ లేదు. కళ్లంట నీరు కార్చేవాడు. ఏధో చేసేవాడాయన. ఆయనెప్పుడు పగటిపూట వాయించేవాడు కాదు. అందరూ పడుకున్నాక వాయించేవాడు. అది వినడం కోసం రాత్రి అవల కూర్చునేవారు జనం వచ్చి.

ఆ రోజుని ఆనంద భైరవి రాగం ఎందుకు ప్రారంభించాడో కాని ఆరంభించాడు.

అంత బాగా వాయించేవాడు. అలా వున్నప్పుడేం జరిగిందంటే బరోడా మహారాజాగారి కూతురికి సంగీతం చెప్పాల్సిందని మద్రాసులో ఉన్న పిఠాపురం రాజావారికి రావు వెంకట మహీపతి సూర్యారావు బహద్దూర్ వారు కబురు పంపారు. మా సంస్థానంలో విద్వాంసులున్నారు అని పిఠాపురం రాజావారు సంగమేశ్వర శాస్త్రిగారిని మద్రాసు పిలిపించారు. పిలిపిస్తే శాస్త్రిగారు వెళ్ళారు. చెప్పమన్నాడు. 4 రోజులు చెప్పి నేనిక్కడ ఉండనన్నారు. మేం బొబ్బిలి మహారాజు సంస్థానం వారి ఉప్పు పసుతో బతికాం. భాగవతం మీకు ఆడతాం. కానీ అంకితం మాత్రం బొబ్బిలి వారికే చెప్తాం. ఇష్టమైతే ఉంటాం లేకపోతే ఉండమన్నారు. అందుకంగీకరించి పెట్టుకున్నారు.

విజయనగరంలో భామా కలాపం అంతా ఆడేవరకు ఉండి అంకితమప్పుడు మాత్రం ఆనంద గజపతి వెళ్ళిపోయేవాడు. ఇలాంటి నియమ నిబంధనలతో కాలక్షేపం చేసేవారు. ప్రతి విద్యకూ కూడా కావలసిందేమిటంటే నియమం నిష్ఠ, ప్రవర్తన. ఇవన్నీ కూడా కావాల్సిందే.